# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 366 | పేజీలు: 4 | వెల: 4/- | ఆదివారం • 21, జులై 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




## పాఠశాల పనివేళల్లో మార్పులు

- ఉదయం 9 నుంచి సాయంత్రం 4.15 వరకు టైమింగ్స్

హైదరాబాద్,జూలై 20(నమస్తే ఉదయం): తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పని వేళలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యాశాఖ పనివేళల మార్పు మిగతా.. 2లో

## ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ

# భర్తీ చేస్తాం...

### సివిల్స్ అందుకునే వారి కోసం చేయూత

- 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకం ప్రారంభం
- సింగరేణి ఆర్థిక సాయంతో అభ్యర్థులకు భరోసా
- ఇక నుంచి ఏటా జూన్‌లో జాబ్ క్యాలెండర్
- డిసెంబర్ కల్లా అపాయింట్‌మెంట్లు
- నిరుద్యోగులకు అండగా నిలవడమే మా లక్ష్యం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,జూలై 20(నమస్తే ఉదయం): తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. సివిల్స్ అభ్యర్థులకు చేయూతనిచ్చేలా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకాన్ని ప్రజాభవన్‌లో శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా రూ.లక్షఆర్థిక సాయం అందించనున్నారు. నియామకాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిందన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. అందుకే అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. గత పదేళ్లలో నిరుద్యోగులకు తీరని నష్టం జరిగిందని అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని మార్పులు చేశామని తెలిపారు. గ్రూప్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించామన్నారు. అంతకుముందు సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాల కోసమే రాష్ట్రాన్ని సాధించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల త్యాగాలతో రాష్ట్రం ఏర్పడింది. 90 రోజుల్లో 30 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు. నిరుద్యోగుల బాధలు మాకు తెలుసు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చాం. టీజీపీఎస్సీని పునర్వ్యవస్థీకరించాం. పరీక్షలు మాటిమాటికి వాయిదా పడటం మంచిదికాదు. అభ్యర్థుల సమస్యలను అర్థం చేసుకుని గ్రూప్-2ను వాయిదా వేశాం. నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం అని సిఎం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తున్నాం. జూన్ 2న నోటిఫికేషన్, డిసెంబర్ 9 లోపు ఉద్యోగాలిచ్చేలా జాబ్ క్యాలెండర్ రూపొందిస్తాం. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించ దానికి ప్రభుత్వం తరపున మిగతా.. 2లో



ప్రజా భవన్‌లో "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం" పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

### నేటి ఢిల్లీకి సీఎం రేవంత్

- రెండు రోజుల పాటు ఢిల్లీలోనే మకాం
- కాంగ్రెస్ అగ్రనేతలతో చర్చలు
- మరోమారు పలువురు కేంద్రమంత్రులతో భేటీ

హైదరాబాద్,జూలై20(నమస్తే ఉదయం): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆది, సోమవారాల్లో ఆయన హస్తినలో ఉండనున్నారు. ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి రేంవత్ రెడ్డి ఢిల్లీ చేరుకుంటారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో పాటు.. పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణతో పాటు కొత్త పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని నామినేటెడ్ పదవుల పంపకం పూర్తవ్వడంతో.. మిగతా.. 2లో

## విస్తారంగా వర్షాలు

- భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి
- ప్రాజెక్టులకు భారీగా వచ్చి చేరుతున్న నీరు
- పలు ప్రాంతాల్లో సింగరేణి బొగ్గు ఉత్పత్తికి అంతరాయం
- పలు ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం
- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సీఎస్ ఆదేశం



హైదరాబాద్,జూలై20(నమస్తే ఉదయం): పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం తీరం వైపునకు కదులుతోంది. పూరీ తీరానికి 40 కిలో మీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రకృతమైందని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఒడిశా- ఛత్తీస్ గఢ్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. మిగతా.. 2లో



- సంకీర్ణ రాజకీయాలకు ఆయనే ఆద్యుడు
- కష్టాన్ని నమ్ముకునే వారే కమ్మవారు
- అమ్మలాగా అన్నం పెట్టి ఆదుకునే గుణం వారి సొంతం
- తెలంగాణ అభివృద్ధిలో వారు భాగస్వామ్యం కావాలి
- వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్న సీఎం రేవంత్

## కమ్మ అంటే అమ్మలాంటి వారు..

హైదరాబాద్,జూలై 20(నమస్తే ఉదయం): రాజకీయాల్లో ఎన్టీఆర్ ఒక బ్రాండ్ క్రియేట్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వల్లనే దేశంలో సంకీర్ణ రాజకీయ శకం మొదలయ్యిందన్నారు. ఎందరో ఆయన నీడలో రాజకీయ జీవితాన్ని పొందారని అన్నారు. హైదరాబాద్ కమ్మ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ దేశానికి సంకీర్ణ రాజకీయాలు ఎన్టీఆర్ నేర్పించారన్నారు. ఎంతో మందిని రాజకీయాలకు పరిచం చేసిన వ్యక్తని అన్నారు. పది మందిని ఆదుకునే గుణం కమ్మవారిదని చెప్పారు. మిగతా.. 2లో

### మా ఎమ్మెల్యేలను బెదిరించి చేర్చుకుంటున్నారు

హైదరాబాద్,జూలై 20(నమస్తే ఉదయం): మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపామని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ నెరవేర్చని అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. కెటిఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు శనివారం గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిశారు. మిగతా.. 2లో

- రాష్ట్రంలో రాజ్యాంగంపై దాడి జరుగుతోంది
- నిరుద్యోగ హామీలను తుంగలో తొక్కారు
- గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం



### కాంగ్రెస్ కుట్రలు గోదావరిలో కొట్టుకుపోయాయి

- కాళేశ్వరం సగర్వంగా సలాం చేస్తోంది: కెటిఆర్ ట్వీట్

హైదరాబాద్,జూలై20(నమస్తే ఉదయం): ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నదిలో కాంగ్రెస్ కుట్రలే కొట్టుకుపోయాయని.. కానీ, కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రం సగర్వంగా తలెత్తుకుని సలాం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల మిగతా.. 2లో

## పర్యాటక ప్రాంతాలను గుర్తించాలి

- ప్రజలు వెళ్లేలాగా ప్రమోట్ చేయాలి
- పర్యాటక ఆదాయంపైనా దృష్టి పెట్టాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచన



హైదరాబాద్,జూలై20(నమస్తే ఉదయం): రాష్ట్రంలో అదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్ వంటి జిల్లాల్లో పచ్చని, దట్టమైన అడవులు.. జలపాతాలు ఉన్నాయి. వాటిని గుర్తించి ఐటీ ఉద్యోగులు, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించి ఆదాయాన్ని పెంచుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఆయన సచివాలయంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పర్యాటక, సాంస్కృతిక, క్రీడా, ఎన్సీసీపై బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. సాంస్కృతిక సారధి కళాకారులు గత ఏడు నెలలుగా ఏ విధులు నిర్వహిస్తున్నారని డిప్యూటీ మిగతా.. 2లో



## నిరుద్యోగ భృతిపై మోసం

- జాబ్ క్యాలెండర్ ఊసే లేదు
- యువమోర్చా ధర్నాలో కిషన్ రెడ్డి

హైదరాబాద్,జూలై 20(నమస్తే ఉదయం): నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో భాజపా యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మహా ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ విషయమే మరిచిపోయారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలన్నీ విస్మరించారన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకుంటోందని.. ఆ పార్టీకి ప్రజలందరూ స్వస్తి చెబుతారన్నారు. 'కాంగ్రెస్ నాయకులు ఎవరికి దొరికినంత వారు దోచుకుంటున్నారు. రాష్ట్రంలో విస్తారంగా అవినీతి కొనసాగుతోంది. అధికారాన్ని దుర్వినియోగం చేయడంలో మాత్రమే రాష్ట్రంలో మార్పు వచ్చింది. హామీలన్నీ వంద రోజుల్లో ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. గతంలో ప్రజల తీర్పును కాలరాసి కేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను భారాసలో చేర్చుకున్నారు. రాష్ట్రంలో కేవలం జెండా మాత్రమే మారింది. ప్రజావాణి వినిపించడంలో భాజపా కృషి చేస్తుంది. గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:50 కాకుండా 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలి. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ 2లో 783 పోస్టులను 2000కు పెంచాలి. 1365 గ్రూప్ 3 పోస్టులను 3000కు పెంచాలి. మిగతా.. 2లో

## నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు

- అత్యంత సుందరగా ఆలయ అలంకరణ
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- సిసి కెమెరాల ఏర్పాటు.. పటిష్ట బందోబస్తు

హైదరాబాద్,జూలై 20 (నమస్తే ఉదయం): ఆదివారం జరుగనున్న సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. గత రెండు మూడు రోజు లుగా పలువురు మహిళలు బోనాలతో తరలివచ్చి మిగతా.. 2లో







## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

- ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను హాజరు పర్చండి
- నాంపల్లి కోర్టు సంచలన ఆదేశం

హైదరాబాద్,జూలై 20(నమస్తే ఉదయం): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏ1 ప్రభాకర్ రావు (ఎస్ఐబీ మాజీ చీఫ్), ఏ6 శ్రవణ్ రావును కోర్టులో హాజరుపర్చాలని నాంపల్లి కోర్టుఆదేశాలు జారీసింది. ఇప్పటికే ప్రభాకర్ రావుపైన కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రావు వర్చువల్‌గా విచారణకు హాజరవుతారని కోర్టు దృష్టికి దర్యాప్తు బృందం తీసుకెళ్లింది. అయితే ప్రభాకర్ రావు విజ్ఞప్తిని న్యాయ స్థానం తిరస్కరించింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఇంటర్ పోల్ ద్వారా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను పోలీసులు ఇండియాకు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. అమెరికాలో ప్రభాకర్ రావు ఉన్నట్లు సిట్ బృందం గుర్తించింది. శ్రవణరావు ఆచూకీని మాత్రం దర్యాప్తు బృందం ఇప్పటికీ కనుకోలేకపోయినట్లు తెలుస్తోంది. మిగతా.. 2లో

## 23 నుంచి బడ్జెట్ సమావేశాలు

- అధికారులతో సీఎస్ శాంతికుమారి సమీక్ష

హైదరాబాద్,జూలై20 (నమస్తే ఉదయం): ఈ నెల 23 నుంచి బడ్జెట్ సమావేశాలకు ప్రారంభం కానున్న నేపథ్యంలో తెలంగాణ సీఎస్ శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలు లేవనెత్తే అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచరంతో సమాధానాలు పంపాలని అధికారులకు తెలిపారు. బ్జడెట్ సెషన్‌లో గ్యాప్ లేకుండా చూసేందుకు సీనియర్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర వార్షిక బ్జడెట్‌ను ఈ నెల 25న ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు తెలిపారు. నోట్ ఆన్ డిమాండ్ రూపొందించి



బ్జడెట్‌ను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, నవీన్ మిట్టల్, శైలజా రామయ్యర్, కార్యదర్శులు రఘునందన్‌రావు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, వి కరుణ, లోకేష్ కుమార్, సిఐపిఆర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మా ఎమ్మెల్యేలను బెదిరించి చేర్చుకుంటున్నారు

(మొదటిపేజీ తరువాత)

ఆ తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, ఇతర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా తుంగలో తొక్కుతోందో ఆయనకు వివరించాం. హామీలు అమలు చేయాలన్న విద్యార్థుల అరెస్టులు, అక్రమ కేసులతో భయానక వాతావారణం సృష్టిస్తున్నారని వివరించామని అన్నారు. గవర్నర్ చాలా సీరియస్‌గా ఈ అంశాలపై స్పందించారు. హోంశాఖ కార్యదర్శిని పిలిచి వివరాలు అడుగు తానని చెప్పారు. మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చు కున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపాం. దీనిపై న్యాయ పోరాటం చేస్తున్నామని.. స్పీకర్‌కు కూడా ఫిర్యాదు చేశామని ఆయనకు వివరించాం. ప్రొటోకాల్ ఉల్లంఘనలను కూడా గవర్నర్‌కు వివ రించాం అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు భారాస అండగా అండగా ఉంటుందని.. వారికి కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చే వరకూ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. రెండు ముఖ్యమైన అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను గవర్నర్‌కు తెలియజేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతూ.. అప్రజా స్వామికంగా విద్యార్థులపై దాడులు చేసి కేసు పెడుతున్నట్లు చెప్పాం. విద్యార్థులపై లాఠీలు ఝులిపిస్తూ.. భయానక వాతా వరణం సృష్టించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను యూనివర్సిటీల్లో చూస్తున్నామని కేటీఆర్ తెలి పారు. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామ న్నారు. జాబ్ క్యాలెండర్ అని చెప్పి ప్రకటనలు ఇచ్చారని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. కేసీఆర్ హయాంలో జారీ అయిన గ్రూప్-1, 2, 3 నోటిఫికేషన్లు రద్దు చేసి పోస్టుల సంఖ్య పెంచుతామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని గుర్తు చేశామన్నారు. ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని గవర్నర్‌కు చెప్పామని కేటీఆర్ తెలిపారు. మెగా డీఎస్సీ అని చెప్పారు కానీ వేయలేదు. నిరుద్యోగ భృతి 4 వేలు ఇవ్వలేదు. అన్నింటికి మించి సిటీ సెంట్రల్ లైబ్రరీలో చదువుకుంటున్న విద్యా ర్థులను బయటకు ఈడ్చుకొచ్చి హింసిం చారు. ఉస్మానియా యూని వర్సిటీలో హాస్టల్ ఉన్న విద్యార్థులపై దాడులు చేసి అప్రజస్వామి కంగా వ్యవహరించారని వివరించి చెప్పామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎమ్మెల్సీలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ మీద గెలిచి.. కాంగ్రెస్ టికెట్‌పై పార్లమెంట్‌కు పోటీ చేశారు. మ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రోటోకాల్ విషయంలో జరుగుతన్న అగౌరవాన్ని కూడా వివరించాం. ఈ విషయంలో ప్రభుత్వానికి లేఖ రాస్తానని గవర్నర్ చెప్పారు. ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం వాటిల్లకుండా చూస్తానని చెప్పారు. భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని గవర్నర్ చెప్పారు. ఇక్కడితో ఆగకుండా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉండే పెద్దలను కలిసి కాంగ్రెస్ పార్టీ నిర్వాకాన్ని వివరిస్తాం. రాష్ట్రపతిని కూడా కలిసి చెబుతాం. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే వరకు, గ్రూప్-2, 3 పోస్టులు పెంచేదాకా, నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని, నిరుద్యోగులకు అండగా ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని, కాలె వెంకటేశ్,గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ తదితరులు కెటిఆర్ వెంట ఉన్నారు.

# కాంగ్రెస్ కుట్రలు గోదావరిలో కొట్టుకుపోయాయి

(మొదటిపేజీ తరువాత)

తారకరామారావు పేర్కొన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరిలో వరద పోటెత్తుతున్నది. మేడిగడ్డ బరాజ్‌లో పిల్లర్లు కుంగిన విషయం తెలిసిందే. దీనిపై అధికార కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేటీఆర్ ఆ పార్టీకి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆ పార్టీ సర్కారుకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పోటెత్తిన వరదకు దుష్టశక్తుల పన్నాగాలే పటాపంచలయ్యాయన్నారు. కేసీఆర్ సమున్నత సంకల్పం.. జై కొడుతోంది.. జల హారతి పడుతోందని పేర్కొన్నారు. లక్షల



క్యూసెక్కుల గంగా ప్రవాహంలో లక్షకోట్లు వృధా చేశారనే విమర్శలే గల్లంతయ్యాయన్నారు. మేడిగడ్డ బ్యారేజీ మాత్రం.. మొక్కవోని దీక్షతో నిలబడిందన్నారు. కొండంత బలాన్ని చాటిచెబుతోందని పేర్కొన్నారు. ఎవరెన్ని కుతంత్రాలు చేసినా.. దశాబ్దాలుగా దగాపడ్డ.. ఈ తెలంగాణ నేలకు ఇప్పటికీ.. ఎప్పటికీ.. మేడిగడ్డే మన రైతుల కష్టాలు తీర్చే 'మేటి'గడ్డ అన్నారు. కాళేశ్వరమే కరువును పారదోలే 'కల్పతరువు' అని తెలిపారు. బురద రాజకీయాలను భూస్థాపితం చేసిన ఈ మానవ నిర్మిత అద్భుతానికి. కేసీఆర్ సర్‌కు తెలంగాణ సమాజం పక్షాన మరోసారి సెల్యూట్' అంటూ ట్వీట్ చేసిన కేటీఆర్.. ఈ సందర్భంగా గోదావరిలో వరదకు సంబంధించిన వీడియోను సైతం జతం చేశారు.

# విస్తారంగా వర్షాలు

(మొదటిపేజీ తరువాత)

మరోవైపు ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి పెరుగుతూ వస్తోంది. తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురవడంతో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రాణహిత నది వరద ప్రమాద స్థాయిని దాటి ప్రవాహిస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. గోదావరి వద్ద నీటమట్టం 30.5 అడుగులకు చేరుకోవడంతో మూడో ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. చర్లలోని తాలిపేరు ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి 66900 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు. నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 18,275 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీరాంసాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులుకాగా ప్రస్తుతం 1066 అడుగుల వరకు నీరు చేరింది. ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న కుండపోత వానలకు వాగులు, వంకలు పొంగిపొర్లు తున్నాయి. ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. నిన్న రాత్రి నుంచి వర్షం కురుస్తోనే ఉంది. అయితే ఈ వారాంతంలో తెలంగాణ రికార్డు వర్షపాతాన్ని నమోదు చేసింది. రెండ్రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు.

భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. పలు ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా కూడా నిలిచి పోయింది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ములుగు జిల్లాలోని వెంకటాపురంలో అత్యధికంగా 109 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్లలో 96.8 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికా రులు వెల్లడించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 40 నుంచి 80 మి.మీ. వర్షపాతం నమోదైంది.వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. రాబోయే 18 గంటల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాలపై వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. ఉత్తర తెలంగాణా లోని 11 జిల్లాలలో ఈనెల 20, 21 తేదీలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు.జూలై 20, 21 తేదీలలో 11 జిల్లాలకు ఆరంజ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సీఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి, కరీంనగర్, ములుగు, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, హన్మకొండ, జగిత్యాల, ఖమ్మం,కొత్తగూడెం, నిర్మల్ జిల్లాల్లో ఈరోజు, రేపు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ జిల్లాల కలెక్టర్లు ఏవిధమైన ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా సంబంధిత ప్రభుత్వ విభాగాలతో కలసి ముందు జాగ్రత చర్యలు తీసుకోవాలని తెలియచేశారు. ప్రధానంగా వాగుల వద్ద తగు బందోబస్తును ఏర్పాటు చేసి, ప్రమాదకరంగా ప్రవహించే వాగులను ప్రజలు దాటకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ 11 జిల్లాల కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని, పోలీస్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఏ విధమైన సహాయం కావాలన్న రాష్ట్ర రాజధానికి ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చునని ఆమె అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెద్ద వాగుకు వచ్చిన ఆకస్మిక వరదల వల్ల చిక్కుకుపోయిన దాదాపు 40 మందికి ఏవిధమైన అపాయం జరుగకుండా వివిధ శాఖల సమన్వయంతో కాపాడినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ను శాంతి కుమారి అభినందించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాకలో బానరి రాజు అనే వ్యక్తి వాగులో చేపల వేటకు వెళ్లి గల్లంతైనట్లు తెలుస్తోంది. పడవల సహాయంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పలుచోట్ల పత్తి, వరి చేళ్లు మునిగిపోయాయి. వరంగల్, హన్మకొండ, జనగామ, మహబూబాబాద్ జిల్లాలో చెరువులు, కుంటలు వర్షపు నీటితో నిండిపోతున్నాయి. భారీ వర్షాలతో పెద్దపల్లి జిల్లా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. రామగుండం రీజియన్ లో నాలుగు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. దీంతో రోజుకు 80 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి బ్రేక్ పడింది. మంచిర్యాలలోని ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులలో ఉత్పత్తి నిలిచిపోయింది. శ్రీరాంపూర్, ఇందారం, ఆర్కేపీ, మందమర్రి, ఖైరీగూడ గనుల్లోకి వర్షపు నీరు చేరడంతో 60వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి కి విఘాతం ఏర్పడింది. సంస్థకు 10 కోట్ల మేర నష్టం ఏర్పడినట్లు అధికారులు తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

(మొదటిపేజీ తరువాత)

కాగా... ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చిన విషయం తెలిసిందే. ప్రభాకర్ రావు కనుసన్నల్లోనే ఫోన్ టాపింగ్ జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రభాకర్ రావు విదేశాలకు వెళ్లిపోయాడు. దీంతో ప్రభాకర్ రావు ఆచూకీ కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. లుక్ అవుట్ నోటీసులకు స్పందన లేకపోవడంతో.. రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో ప్రణీత్ రావు ఏ2గా, తిరుపతన్న ఏ3గా, భుజంగరావు ఏ4గా, రాధాకిషన్ రావు ఏ5గా ఉన్నారు. ఈ నలుగురు ఇటీవల దాఖలు చేసిన మ్యాండేటరీ బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి క్రిమినల్ కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. లాగే ఈ కేసులో అరెస్ట్ అయి చంచల్‌గూడ జైలులో ఉన్న టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై మరో కేసు నమోదు అయ్యింది. నాంపల్లి కోర్టులో పీటీ వారెంట్‌పై పోలీసులు రిమాండ్ చేశారు. యజమానిని కిడ్నాప్ చేసి క్రియా హెల్త్ కేర్ సంస్థలో కోట్ల విలువైన షేర్లను నలుగురు డైరెక్టర్ల మీదకు బలవంతంగా బదిలీ చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

సంస్థ వ్యవస్థాపకుడు చెన్నుపాటి వేణుమాధవ్ ఫిర్యాదుతో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో రాధాకిషన్‌రావుతో పాటు మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు సహా చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలాజీలపై కేసు నమోదు అయ్యింది. ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు.





# ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం...

(మొదటిపేజీ తరువాత)

సాయం చేస్తున్నాం. మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులు కచ్చితంగా జాబ్ సాధించాలి. సివిల్స్ సాధించి మన రాష్ట్రానికే రావాలి. ఐఏఎస్, ఐపీఎస్‌లు మన వారైతే రాష్ట్రానికి మంచి జరుగుతుంది.నోటిఫికేషన్ ఇచ్చి సమయానికి పరీక్షలు నిర్వహించిన దాఖలాలు గత పదేళ్లలో లేవు. అందుకు కారణమేదైనా యువత ఉజ్వల భవిష్యత్ ఆగమైంది. దురదృష్టవశాత్తూ కొన్నేళ్లుగా తెలంగాణలో యువత ఉద్యోగాలకు సన్నద్ధమయ్యేదానికంటే.. పరీక్షల్లో జరిగే నిర్వహణ లోపాలపై కొట్లాడేందుకే వారి సమయం వృథా అయ్యింది. యూపీఎస్సీ ఎప్పుడు పరీక్షలు నిర్వహించినా.. వాటిపై ఆరోపణలు లేవు. అందుకే మేం గతంలో యూపీఎస్సీ ఛైర్మన్‌ను కలిశాం. యూపీఎస్సీ తరహాలో కొన్ని మార్పులు చేసి వెంట వెంటనే నోటిఫికేషన్లు ఇస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. డీఎస్సీ పరీక్షలు కొనసాగుతున్నాయన్నారు.



నిరుద్యోగుల ఇబ్బందులను గుర్తించి గ్రూప్-2 పరీక్ష వాయిదా వేశామని చెప్పారు. ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే అని తెలిపారు. పకడ్బందీ ప్రణాళికతో పరీక్షలు సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిం దన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టను న్నామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ ఏటా మార్చ్‌లోగా అన్ని శాఖలలో ఖాళీల వివరాలు తెప్పించుకుంటామన్నారు. జూన్ 2లోగా నోటిఫికేషన్ వేసి డిసెంబర్ 9లోగా నియామక పక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సింగరేణి సంస్థకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వ తరఫున సాయం చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నాం. మరోవైపు, తెలంగాణ స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటుపై ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థినీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ వర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర పరిశ్రమల విభాగం ఢిల్లీ, హర్యానాలో ఉన్న స్కిల్ యూనివర్శిటీలను పరిశీలించి.. స్కిల్ వర్శిటీ నమూనా ముసాయిదా తయారుచేసినట్లు పేర్కొన్నారు. ఫార్మా, కన్‌స్ట్రక్షన్స్, బ్యాంకింగ్ ÷నాన్స్ సర్వీసెస్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్, రిటైల్, యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ అండ్ కామిక్స్.. తొలుత ఆరు రంగాల్లో ఉపాధి అవకాశాలున్న కోర్సులు ప్రవేశపెడతారని అన్నారు. తొలి ఏడాది 2 వేల మందితో ప్రారంభించి క్రమంగా ఏడాదికి 20 వేల మందికి ఈ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పిస్తారని వివరించారు.

# నేటి ఢిల్లీకి సీఎం రేవంత్

(మొదటిపేజీ తరువాత)

మిగిలిన పదవులు ఎవరెవరికి కేటాయించాలి.. పదవులు దక్కని సీనియర్లను ఎలా గౌరవించాలనే విషయంపై కూడా అధిష్టానంతో రేవంత్ చర్చించనున్నారు. మరోవైపు వరంగల్‌లో ఏర్పాటుచేయబోయే భారీ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీ అమలు చేయడంతో రాహుల్‌తో సభ పెట్టిస్తే బాగుంటుందనే ఉద్దేశంలో రాష్ట్ర నాయకులు ఉన్నారు. ఈ విషయాన్ని హైకమాండ్‌కు రేవంత్ తెలియజేయనున్నారు. రెండు రోజుల పర్యటనలో పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. విభజన హామీల అమలుతో పాటు.. కొత్త రుణాలు, ప్రాజెక్టుల మంజూరుపై వివిధ శాఖల మంత్రులతో సమావేశమవుతారు. రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసే అవకాశం ఉంది. మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పలు ప్రాజెక్టులపై చర్చించనున్నారు. పెండింగ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని కోరనున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గేతో పాటు రాహుల్ గాంధీని కలవనున్నారు. పార్టీకి సంబంధించిన అంశాలపై ఆయన చర్చించనున్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తుండటంతో మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌తో చర్చించి.. ఎవరిని కొత్తగా మంత్రి వర్గంలోకి తీసుకోవాలనేదానిపై రేవంత్ చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులను వివరించడంతో పాటు.. చేరికల అంశం ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పీసీసీ చీఫ్ ఎంపికపై ప్రస్తుత ఢిల్లీ పర్యటనలో క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది. గత ఢిల్లీ పర్యటనలోనే పీసీసీ చీఫ్ ఎంపికపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ.. పార్టీలో ఏకాభిప్రాయం రాకపోవడంతో పీసీసీ చీఫ్ ఎంపిక వాయిదాపడింది. ఈసారి మాత్రం కొత్త పీసీసీ చీఫ్ ఎంపికపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది.

# పాఠశాల పనివేళల్లో మార్పులు

(మొదటిపేజీ తరువాత)

గురించి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పని చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పని చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ యథా విధిగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు కొనసాగుతాయని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఇక హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో కూడా యథావిధిగా ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలల నిర్వహణ కొనసాగనున్నట్లు స్పష్టం చేశారు.

# నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు

(మొదటిపేజీ తరువాత)

అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు.తెలంగాణ దశాబ్ది బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నగరవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో చెక్కుల పంపిణీ పూర్తయిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా 10 శాతం అదనంగా కేటాయించినట్లు చెప్పారు. ఈనెల 28న లాల్‌దర్వాజా సింహవాహిని ఆలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాలిబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జిమండి నల్లపోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సరూర్‌నగర్ ఎన్టీఆర్ నగర్‌లోని ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహా కాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ మహాకాళి బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని నిర్వాహకులు ఆహ్వానించారు. మహాకాళి జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయని డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ శుక్రవారం తెలిపారు. సుమారు 1500 మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 400 సీసీ కెమెరాలతో పాటు మహాకాళి ఠాణాలో ప్రత్యేక జాయింట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు గ్రేటర్ ఆర్టీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆది, సోమవారాల్లో 24 డిపోల నుంచి సికింద్రాబాద్‌కు మొత్తం 175 బస్సులను నడుపుతున్నట్లు వెల్లడించింది. భక్తుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ - 99592 26147, జేబీఎస్ - 99592 26143, ఎంజీబీఎస్ - 99592 26130 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని వివరించారు.సికింద్రాబాద్‌లో ఈ నెల 21న బోనాల వేడుకల్లో పాల్గొనాలని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కలిశారు.

# పర్యాటక ప్రాంతాలను గుర్తించాలి

(మొదటిపేజీ తరువాత)

సీఎం ఆరా తీశారు. కళాకారులను సమాజ అభివృద్ధికి పూర్తిగా వాడుకోవడం లేదు.. వారి సేవలు వినియోగించుకునేందుకు ఓ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో అనేక నిర్మాణాలు ప్రారంభించి మధ్యలో వదిలేసింది.. ఫలితంగా వందలాది కోట్ల రూపాయల ప్రజాధనం నిరుపయోగమైంది.. గతంలో ప్రారంభించి 90 శాతం పూర్తి చేసిన భవనాలను గుర్తించి నిర్మాణాలు పూర్తి చేయండి, మిగిలిన భవనాలు దశలవారీగా పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో క్రీడా మైదానాలు ఉన్నాయి.. వాటిని నిరుపయోగంగా ఉంచడం మూలంగా ఆక్రమణలు జరుగుతున్నాయి.. అధికారులు వెంటనే స్పందించి.. నిత్యం క్రీడలు నిర్వహించి? మైదానాలను ఉపయోగించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యార్థులకు క్రీడా మైదానాల్లో క్రీడలు నిర్వహించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. కొన్నిచోట్ల క్రీడా మైదానాలు ఆక్రమణలకు గురైనట్టుగా సమాచారం ఉంది.. వెంటనే ఆ విషయాలపై దృష్టి సారించి ఆక్రమణ దారులను ఖాళీ చేయించండి.. ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఏడాది మొత్తంగా ప్రభుత్వ క్రీడా మైదానాల్లో యాక్టివిటీ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. పర్యాటక శాఖ సొంత ఆస్తులు, లీజ్‌లో ఉన్న ఆస్తుల వివరాలపై ఒక సమగ్ర నివేదిక ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, అడవులను పర్యాటక సాంస్కృతిక శాఖలు పెద్ద సంఖ్యలో వినియోగించుకుని ఆదాయం పెంచుకోవాలని సూచించారు. కల్చర్ అంటే ఆటలు, పాటలు అనుకుంటున్నారు.. కానీ కల్చర్ అంటే జీవన విధానం అని చాలా మందికి తెలియదని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కళాకారులు ప్రజల జీవన విధానంలో మెరుగైన మార్పులు తెచ్చేందుకు.. తీసుకునే ఆహారం, వేసుకునే దుస్తులు ఇలా అన్ని అంశాల పైన గ్రామీణ ప్రజానీకాన్ని చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న చెక్ పోస్టులను పూర్తిస్థాయిలో ఆధునికీకరించేందుకు సమగ్ర ప్రణాళికలు చేయాలని అధికారులను మంత్రి జూపల్లి ఆదేశించారు. రాష్ట్రంలో సంస్కృతి, వారసత్వ సంపదలు ఘనంగా ఉన్నా.. ఆ మేరకు వాటిని వినియోగించుకుని పూర్తిస్థాయిలో ఫలితాలు సాధించలేకపోతున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను పెద్ద సంఖ్యలో ఆకర్షించేందుకు దృష్టి సారించాలని మంత్రి జూపల్లి ఆదేశించారు.

# కమ్మ అంటే అమ్మలాంటి వారు..

(మొదటిపేజీ తరువాత)

వారు తమ సమజమైన ఆదుకునే గుణంతో మరింతగా ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణ అభివృద్ధిలో హైదరాబాద్ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కష్టపడేతత్వం కమ్మవారిదని, అలా ఎన్నో రంగాల్లో వారు రాణిస్తున్నారని అన్నారు. కమ్మల కష్టానికి గుర్తింపు అవకాశాలు ఉంటాయని చెప్పారు. మట్టి నుంచి బంగారం తీయగల శక్తి కమ్మవారికి ఉందన్నారు. ఎన్టీఆర్ రాజకీయాలకు ఒక బ్రాండ్ అని లీడర్ షిప్‌కు ఒక క(బ్రాండ్ అని అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కమ్మ కుటుంబ సభ్యులను ఒక్క దగ్గర చేర్చడం అభినందనీయమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2023కి ముందే ఈ కార్య క్రమం ఏర్పాటు చేయాలని సంక ల్పించినట్లు చెప్పారు. ఎన్నికలు, ఇతర పరిస్థితుల వల్ల సాధ్యం కాలేదని పేర్కొన్నారు. 90 రోజుల్లోనే అన్ని ఏర్పాట్లు చేసుకుని కార్యక్రమం ఘనంగా నిర్వహించారని వివరించారు. కమ్మ అంటే అమ్మలాంటి వారు. అమ్మ బిడ్డ కడుపు చూస్తుంది.. కమ్మవారు వ్యవసాయం చేసి పదిమందికి అన్నం పెడుతున్నారు. వారు కష్టపడి పంటలు పండించాలి.. పది మందికి ఉపయోగపడాలి అనుకుంటారు. నేను ఎక్కడ ఉన్నా... వారు నన్ను ఎంతో ఆదరిస్తారు. అనర్గళంగా మాట్లాడటం ఎన్టీఆర్ నుంచే నేర్చుకున్నా. ఎన్టీఆర్ లైబ్రరీలో చదివిన చదువు మమ్మల్ని ఉన్నత స్థానాలకు తెచ్చిందని రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరా బాద్‌లో కమ్మ భవనం నిర్మాణానికి కేటాయించిన భూమిని అప్పగిస్తామని, నిర్మాణానికి సహకరిస్తామని చెప్పారు. వివిధ వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఉన్నవారు హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఇకపోతే జాతీయ రాజకీయాల్లో తెలుగువారి ప్రభావం పూర్తిగా తగ్గిందని అన్నారు. జైపాల్ రెడ్డి, వెంకయ్యనాయుడు లాంటి వారు లేకపోవడంతో లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. ఈ విషయంలో తెలుగు వారంతా నాయకత్వం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి, సీతక్క, నటుడు మురళీ మోహన్ , కాంగ్రెస్ నేత జటటిఇ కుసుమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# నిరుద్యోగ భృతిపై మోసం

(మొదటిపేజీ తరువాత)

హామీ ఇచ్చినట్లుగా 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పక్రియను వెంటనే చేపట్టాలి. మెగా డీఎస్సీలో భాగంగా 25 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి. నిరుద్యోగులకు వెంటనే రూ.4 వేల భృతిని విడుదల చేయాలి' అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## ఉప్పర్‌పల్లిలో నేడు గురుపూర్ణిమ వేడుకలు

బుద్వేల్, జూలై20(నమస్తే ఉదయం): ఈనెల 21న రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లిలోని శ్రీ సాయిబాబా మందిరంలో గురుపూర్ణిమ మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు సామ ఇంద్ర పాల్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 6:30 నిమిషాలకు శ్రీ సాయిబాబా, శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో అభిషేకాలు, పూజలు, విశేష పుష్పాలంకరణ , భగవద్గీత పారాయణం ఉంటుందన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 6: 15 నిమిషాలకు బాబాకు దూప్ హారతి ఇవ్వడం జరుగుతుందన్నారు. సాయంత్రం ఏడు గంటలకు విష్ణు సహస్రనామ సామూహిక పారాయణం చేస్తామని తెలిపారు . భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.



ఉప్పర్‌పల్లిలో వెలసిన శ్రీ షిరిడీ సాయిబాబా

## రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి

రాజేంద్రనగర్, జూలై20(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్ చౌరస్తా శివరాంపల్లి మార్గంలో నడుచుకుంటూ వెళ్తున్న 30 సంవత్సరాల వయస్సు గల ఓ గుర్తు తెలియని వ్యక్తిని శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుని ఒంటిపై వేసుకున్న నల్లటి టీ షర్టుపై రాయల్ పాప్కాన్ అని రాసి ఉంది . సమాచారం తెలుసుకున్న అత్తాపూర్ పోలీసులు ఆ వ్యక్తి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతి చెందిన వ్యక్తికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన గుర్తు తెలియని వ్యక్తి

## తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకార్మికులు అభివృద్ధి చెందాలి

**తెలంగాణ రాష్ట్ర ఫిషర్ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ సాయికుమార్కు ఘనంగా సన్మానించిన మొయినాబాద్ మండల ఫిషర్ ఫెడరేషన్ సభ్యులు**

మొయినాబాద్ జులై 20(నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో ఫిషర్ ఫెడరేషన్ మత్స్యకార్మికులు విద్యాబుద్ధులతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలంగాణ రాష్ట్ర ఫిషర్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫిషర్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నగరంలో నిర్వహించిన కార్యక్రమానికి మొయినాబాద్ మండల ఫిషర్ ఫెడరేషన్ సభ్యులు పెద్ద ఎత్తున తరలివెళ్లి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో



ఆర్థికంగా వెనుకబడిన ఫిషర్ ఫెడరేషన్ సభ్యులందరిని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అభివృద్ధిలో పాలుపంచుకోని సహకరించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకారుల విభాగం చైర్మన్ బాకారం మహేందరముదిరాజ్, రాష్ట్ర మత్స్యకారుల వైస్ చైర్మన్ గడ్డం యాదగిరి గంగపుత్ర, మొయినాబాద్ మండల మత్స్యకారుల వైస్ చైర్మన్ తెలుగు వెంకటయ్య ముదిరాజ్, వెలుగుల యాదగిరి, గంగపుత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని కాపాడండి

**- కార్పొరేటర్ పద్మావతి పాపయ్య**

బండ్లగూడ, జూలై 20(నమస్తే ఉదయం): మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి పని బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ వార్డు కార్పొరేటర్ పద్మావతి పాపయ్య కాలనీవాసులను కోరారు. శనివారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ వార్డు తిరుమల గార్డెన్ కాలనీలో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య కాలనీ వాసులతో కలిసి ఇంటింటికి తిరిగి మొక్కల పంపిణీ చేశారు . ఈ కార్పొరేటర్ కార్పొరేటర్ పద్మావతి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణన్ని పరిరక్షణ కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్,రాజు యాదవ్,వెంకటేష్ యాదవ్, వార్డు అధికారి ఇమ్రాన్ , తిరుమల గార్డెన్ ప్రెసిడెంట్ బ్రహ్మారెడ్డి, కాలనీవాసులు షోరెడ్డి మల్లారెడ్డి, కేశవ్, సురేష్ ,అశోక్ సింగ్ ,కార్యాలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.



వన మహోత్సవం కార్యక్రమంలో ఇంటింటికి మొక్కలు అందజేస్తున్న కార్పొరేటర్ పద్మావతి పాపయ్య

## విద్యార్థి సంఘాల పేరిట ప్రైవేట్ పాఠశాలలపై దాడులు చేస్తే సహించేది లేదు

**- రాజేంద్రనగర్ డిపిపి చింతమనేని శ్రీనివాస్**

రాజేంద్రనగర్, జులై 20 (నమస్తే ఉదయం): ప్రభుత్వ గుర్తిపు పొందిన ప్రైవేట్ పాఠశాలల పై విద్యార్థి సంఘాల నాయకులం అంటూ. దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్.ఎన్.రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జి. నారాయణరెడ్డి తదితరులు రాజేంద్రనగర్ జోన్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ ను కోరారు. పాఠశాల యాజమాన్యం అనుమతి లేకుండా స్కూళ్ళలోకి చొరబడి విద్యార్థులను, సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రలోభాలకు గురి చేస్తున్న వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈనెల 18వ తేదీన తెలంగాణ లీగల్ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులమంటూ కాటేదాన్ అదిత్యా టాలెంట్ హైస్కూల్లోకి ప్రవేశించి దౌర్జన్యానికి పాల్పడిన వారి పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నేదీ లేను నమోదు న అంగంతోపాటు కర్కల్ పరిధిలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల ను టార్గెల్ చేసుకుని మేము ఫలాల స్టూడెంట్ యూనియన్, కుల సంఘాల నాయకులమంటు బెధిరిస్తూ డబ్బు డిమాండ్ చేసిన సంఘటనలను డీసీపీ దృష్టికి తీసువెళ్లారు. ఈ విషయమై శనివారం రాజేంద్రనగర్, గండిపేట్ మండల ప్రైవేట్ పాఠశాల యాజమాన్య సంఘం అధ్యక్షులు ప్రభాకరాచారి, నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శులు శ్రవన్ కుమార్, ఆనంద్ తోపాటు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెట్లతో కలసి రాజేంద్రనగర్ జోన్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో డిసిపి ఆదిత్య స్కూల్లో జరిగిన దౌర్జన్య సంఘటనతో పాటు చింతమనేని శ్రీనివాస్ ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కొద్ది రోజులుగా రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు కొంత మంది గుర్తు తెలియన వ్యక్తులు గ్రూపులుగా వచ్చిన మేము ఫలాల స్టూడెంట్ యూనియన్, కుల సంఘాల నాయకులమంటూ బెధిరిస్తూ చందాల రూపంలో డబ్బు డిమాండ్ చేస్తున్నారని డీసీపీ దృష్టికి తీసువెళ్లారు. దాంతో ఆయా విషయాలను క్షుణంగా తెలుసుకున్న డీపీపీ చింతమనేని శ్రీనివాస్ చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ, అనుమతి లేకుండా పాఠశాలల్లో ప్రవేశించి భయపెట్టాలని ఎవరైనా చూస్తే వెంటనే డల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించినట్లు వారు చెప్పారు. సంఘాల పేరుతో బెధిరింపులకు పాల్పడే వారిని చూసి భయపడితే ఇంకా మిమ్ములను భయపెడుతూనే ఉంటారని, అలాంటి సంఘటనలకు పాఠశాలల నిర్వాహకులు అవకాశం ఇవ్వవద్దని చెప్పారు, పోలీస్ వ్యవస్థ అండగా ఉంటుందని బరోసా ఇచ్చారన్నారు. మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘటనతోపాటు ఫిర్యాదులు అందితే చట్ట వ్యతిరేక కార్యకళాపాలకు పాల్పడే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డిపిపి చెప్పారన్నారు. ఇకపై అలాంటి వారి బెధింపులను సహించేది లేదని, ఏ పాఠశాలకైన అలాంటి వారు వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కరస్పాండెట్లకు ఎస్.ఎన్.రెడ్డి. జి.నారాయణ రెడ్డి, ప్రభాకరాచారి, శ్రవన్ కుమార్, నర్సింహ్మారెడ్డి, ఆనంద్ సూచించారు. తెలంగాణ లీగల్ స్టూడెంట్స్ అసోసియేషన్ పేరిట అక్రమంగా పాఠశాలలోకి చొరబడి దౌర్జన్యం చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్కూల్ ఆవరణతో పాటు పరిసరాల్లో విద్యార్థుల తల్లిదండ్రులను మీ పిల్లల ఫీజులు తగ్గించే విధంగా మేము పోరాడుతున్నాం. మాకు మీరు మద్దతుగా నిలవాలని, పిర్యాధులు చేయాలని ప్రలోభాలకు గురి చేస్తూ వారి వివరాలు సేకరిస్తున్నారని, విడియోలు తీసి వాట్సాప్ తదిరత గ్రూప్లలో పోస్టులు పెడుతూ పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులను భయాందోళనకు గురి చేయడం హేయమైన చర్య అని వారు అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజుల ఎక్కవ అనిపిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించుకోవాలని, ఇష్టపూర్వకంగా పాఠశాలలో పిల్లలను చేర్పించిన వారు విద్యార్థి నాయకుల మంటూ ప్రలోభాలకు గురి చేస్తున్న వారిని నమ్మవద్దని వారు కోరారు. డిపిపిని కలసి వినతిపత్రం అందజేసిన వారిలో రాజేంద్రనగర్, గండిపేట్ మండలాల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘాల ప్రతినిధులు ఎస్ఆర్. రజినీకాంత్, డా. సంజీవ, కరుణాకర్, బోయ లక్ష్మణ్, మనోహర్, కిరణ్, శ్రీనివాస్ రావు, రాజేందర్, సందీప్, మధుసూదన్, భీమయ్య, వాజీద్, సలీమ్, ప్రభునందన్, ఐలయ్య, ప్రకాష్ సింగ్, ముస్తాక్, భాస్కర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్, వెంకట నారాయణ తదితరులు ఉన్నారు.



డిసిపి శ్రీనివాస్‌కు ప్రైవేట్ పాఠశాలలలో బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులపై ఫిర్యాదు చేస్తున్న అసోసియేషన్

## రెండు లక్షల పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలి

**అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ అదే తరహాలో పాలన..**

**రాజేంద్రనగర్ నియోజవర్గం సీనియర్ బిజెపి నాయకుడు శీలం తిరుపతిరెడ్డి**

రాజేంద్రనగర్,జులై 20(నమస్తే ఉదయం): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చేసిన వాగ్దానాలన్నీ నీటి మూటలయ్యాయని,రైతులకు చేస్తామన్న రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని రాజేంద్రనగర్ నియోజవర్గం సీనియర్ బిజెపి నాయకుడు శీలం తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు.

ఎటువంటి ప్రణాళిక లేకుండా రైతులను గందరగోళానికి గురయ్యేలా చేస్తూ, రుణమాఫీ తతంగాన్ని నడిపిస్తున్న ప్రభుత్వం వెంటనే రైతుల అనుమానాలను నివృత్తి చేయాల్సి ఉందన్నారు. శనివారం మైలార్ దేవులపల్లి డివిజన్ గగన్ పహడ్ బస్తీలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కొందరికి రుణమాఫీ జరిగిందని, మిగతా వారి సంగతి ఏంటని ఆయన ప్రశ్నించారు. రబీ,ఖరీఫ్ సీజన్లో ఇవ్వాల్సిన రైతు భరోసా సొమ్మును ఎగ్గొట్టి రుణమాఫీ చేశారన్నారు.రబీ,ఖరీఫ్ సీజన్లో ఇవ్వాల్సిన రైతు భరోసా సొమ్మును ఎగ్గొట్టి రుణమాఫీ చేశారని ఆరోపించారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ అదే తరహాలో పాలన చేస్తుందని దుయ్యబట్టారు.పదేళ్లుగా రేషన్ కార్డుల జారీ ప్రక్రియ లేకపోవడం వల్ల కుటుంబాల నుండి వేరుగా ఉన్న రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు.

కాబట్టి రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రుణమాఫీ పథకాన్ని తాము స్వాగతిస్తున్నప్పటికీ,పలుచోట్ల అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని అన్నారు. వెంటనే అధికారులు ఈ విషయంపై చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టరేట్, వ్యవసాయ, మండల కార్యాలయాల్లో హెల్ప్ లైన్ సేవలు అందుబాటులోకి తెచ్చి రైతుల అనుమానాలు తీర్చాలని కోరారు.



## జలమండలిలో సుప్రీంకోర్ట్, హైకోర్టు ఆదేశాల పరంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ని అమలు చేయాలి

**సుప్రీంకోర్ట్ ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న జలమండలి యాజమాన్యం**

**ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి**

హైదరాబాద్, జూలై 20(నమస్తే ఉదయం): జలమండలిలో సుప్రీంకోర్ట్, హైకోర్టు ఆదేశాల పరంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ని అమలు చేయాలని జలమండలి ఓసి, బీసీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. శనివారం ఓసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జలమండలి ఓసి, బిసి ఉద్యోగుల సంఘం ఎండి అశోక్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్, హైకోర్టు ఆదేశాల పరంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ని అమలు చేయడం లేదని వివరించారు. డబ్ల్యూ పి నంబర్ 1316, తేదీ 31.01.24 లో ప్రాతినిధ్య సమర్పణ అభ్యర్థించబడింది.

డబ్ల్యూ పి (సివిల్) 61 2002లో ఎం.నాగరాజు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియాపై సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. జలమండలి ఓసి, బీసీ ఉద్యోగులు ముందస్తు చర్య కోసం పై విషయంపై ప్రాతినిధ్యం వహించడానికి రాష్ట్ర ఓసి సంక్షేమ సంఘాన్ని సంప్రదించారు. అపెక్స్ కోర్ట్ నిర్ణయించిన సమస్య నుండి సమస్య చాలా ఆలస్యం కావడంతో చాలా మంది అధికారులు, ఉద్యోగులు ఫలాలు అనుభవించకుండా పదవీ విరమణ చేస్తున్నందున వెంటనే చర్య తీసుకోవాలని ఈ సంఘం మేనేజింగ్ డైరెక్టర్‌ను అభ్యర్థించింది. పదోన్నతి, సిబ్బంది విభాగం పరిపాలనా ఆలస్యం కారణంగా పదోన్నతుల్లో తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. ఈ సందర్భంగా ఓసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆదేశాలను సైతం జలమండలి యాజమాన్యం బేఖాతర్ చేస్తూ ఓసి,బిసి ఉద్యోగుల పదోన్నతులకు తీవ్ర నష్టం చేకూర్చే విధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. జలమండలి యాజమాన్యం సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశా లను వెంటనే అమలు చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని కరుణాకర్ రెడ్డి కోరారు. జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో సిజిఎం అమరేందర్ రెడ్డి, జిఎం దామోదర్ రెడ్డి, ఉద్యో గులు రమణారెడ్డి, సంతోష్, సాయి కృష్ణ, బహదూర్, తదితరులు ఉన్నారు.



జలమండలి ఎండి అశోక్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఓసి, బీసీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

## అంటెనెస్ రిసర్చ్లో మొదటి స్థానంలో కేఎల్ యూనివర్సిటీ

మొయినాబాద్ జూలై 20 (నమస్తే ఉదయం): శాస్త్రీయ పరిశోధనల కోసం ప్రముఖ డేటాబేస్ అయిన స్కోవస్ తాజా ర్యాకింగ్ల ప్రకారం అంటెన్ల రంగంలో డాక్టర్ బి.టి.పి. మాధవ్, ప్రొఫెసర్ అడీషనర్ డీన్(ఆర్అండ్డి) అంతర్జాతీయ గుర్తింపును కేఎల్ డిమ్డ్ టూబీ యూనివర్సిటీని వెల్లడించింది. ఇందులో భాగంగా డాక్టర్ మాధవ్ ప్రపంచ వ్యాప్తంగా 13వ స్థానాన్ని పొందడంతో పాటు అంటెనెల్లో ప్రత్యేకత కలిగిన భారతీయ పరిశోధకులలో మొదటిస్థానాన్ని సంపాదించారు. అధిక నాణ్యత, ప్రచురణలో గణనీయమైన ఈ రంగానికి విశేష కృషి చేయడంతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందిపుచ్చుకున్నారు.



కేఎల్ డిమ్ టూబీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్ధ సారధివర్మ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో కేఎల్ యూనివర్సిటీ ప్రశంసలు పొందడం గర్వకారణమన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యా పరిశోధనల్లో అగ్రగామిగా యూనివర్సిటీ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొనడం విశేష స్పందన లభించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. డాక్టర్ మాధవ్ విజయాలు ఆయనను ఆకట్టుకున్నే ర్యాకింగ్లను విస్తరించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెఎల్ యూనివర్సిటీ అకాడామీక్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు



అదనపు కోర్టును ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి

## అదనపు సీనియర్ సివిల్ జడ్జి-కమ్ - అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేసిన హైకోర్టు జడ్జి జువ్వాడి శ్రీదేవి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 20(నమస్తే ఉదయం):**
జోగులాంబ గద్వాల జిల్లా కే.యల్.ఐ. గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన అదనపు సీనియర్ సివిల్ జడ్జి–కమ్– అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ కోర్టు కార్యాలయానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి, గద్వాల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కే. కూషా, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్‌లతో కలిసి ప్రారంభించారు.
అంతకుముందు ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి జువ్వాడి శ్రీదేవి కి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అక్షయ గ్రాండ్ హొటల్ వద్ద వారికి సాదరంగా ఆహ్వానం పలికారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ గంట కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పూజిత, అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ కండ్లపురం కవిత, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రఘు రామిరెడ్డి, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గద్వాల్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా మురళీకృష్ణ

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 20(నమస్తే ఉదయం):**
గద్వాల ఆర్టీసీ డిపో మేనేజర్ గా మురళి కృష్ణ నియమితులయ్యారు. శనివారం గద్వాల ఆర్టీసి డీపో మేనేజర్‌గా అయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీఎంగా పనిచేస్తున్న




బదిలీ అయిన గద్వాల ఆర్టీసీ డిపో మేనేజర్ మంజులను సన్మానిస్తున్న ఉద్యోగులు

మంజుల హైదరాబాద్ లోని బర్కత్ పుర డిపోకు బదిలీ కాగ ఆమె స్థానంలో వేములవాడ డిపో మేనేజర్‌గా పని చేస్తున్న మురళీకృష్ణ గద్వాలకు బదిలీపై వచ్చారు.

## రాష్ట్రాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తాం..

**ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి**

**కొత్తకోట, జూలై 20(నమస్తే ఉదయం):**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి సీఎం రేవంత్ రెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ ప్రజాహితమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి



రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి సన్మానించిన కొత్త కోట మండలం నాయకులు

జిల్లా మెడికల్ కాలేజీ తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ జి చిన్నారెడ్డిని సన్మానించిన వారిలో మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి , వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ, అడ్వకేట్ కిరణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ ఖమర్ మియా, కాంగ్రెస్ జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ కోట్ల రవి, నాయకులు గంధం నాగరాజు, మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## 25న కేబినేట్ భేటీ..బడ్జెట్‌కు ఆమోదముద్ర

**హైదరాబాద్,జూలై20 (నమస్తే ఉదయం):**
ఈ నెల 25న తెలంగాణ కేబినెట్ భేటీ జరుగనుంది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఉదయం 9 గంటలకు కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో కేబినెట్ బ్జడెట్‌కు ఆమోదం తెలపనుంది. మరోవైపు.. ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న బ్జడెట్ సమావేశాలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచరంతో సమాధానాలు పంపాలని ఆమె అధికారులను ఆదేశించారు. బడ్జెట్ సెషన్‌లో సమన్వయ లోపం గ్యాప్ లేకుండా చూసేందుకు సీనియర్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సీఎస్ తెలిపారు. రాష్ట్ర వార్షిక బ్జడెట్‌ను ఈ నెల 25న ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనుంది. నోట్ ఆన్ డిమాండు మరియు రూపొందించి బ్జడెట్‌ను సిద్ధంగా ఉంచాలని, తద్వారా సభ్యులు దానిని పరిశీలించడానికి.. చర్చకు సంబంధించిన విషయాలను లేవనెత్తడానికి తగిన సమయం ఉంటుందని ఆయన అధికారులను కోరారు.

# శ్రీశైలానికి కృష్ణమ్మ పరుగులు

## నిండుకుండలా జూరాల ప్రాజెక్టు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 20(నమస్తే ఉదయం):**
అల్పపీడన ప్రభావంతో ఎగువన కురుస్తున్న వర్షాలతో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులు జలకళ సంతరించుకొంటున్నాయి. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపుర, ఉజ్జయిని ప్రాజెక్టులు నిండుకుండల్లా మారటంతో దిగువకు పరవళ్లు తొక్కుతున్నది. శనివారం సాయంత్రం జూరాల ప్రాజెక్టుకు 83,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది.

ప్రాజెక్టు 12 గేట్లు తెరిచి దిగువకు విడుదల చేశారు. జూరాల జలాశయం నుంచి 12 గేట్ల ద్వారా 47,424 క్యూసెక్కులు, జల విద్యుత్ ద్వారా 34,733 క్యూసెక్కుల చొప్పున మొత్తం 86,679 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడంతో కృష్ణమ్మ శ్రీశైలం వైపు పరుగులు తీస్తోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం: 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుత 7.798 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. అలాగే పూర్తిస్థాయి నీటి మట్టం 318.516 మీటర్లకు గాను ప్రస్తుత నీటిమట్టం 317.580 మీటర్లు ఉన్నాయి.

### తెరుచుకున్న జూరాల గేట్లు

జూరాల జలాశయానికి వరద ప్రవాహం పెరగడంతో అప్రమత్తమైన జూరాల ప్రాజెక్టు అధికారులు శనివారం ఉదయం 5గేట్లు ఎత్తి దిగువకు 37,250 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేశారు. క్రమంగా వరద ప్రవాహం పెరగడంతో మద్యాహ్నం 12



గేట్లు ఎత్తి 47,424 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ శ్రీశైకం వైపు పరుగులు తీస్తొంది. కృష్ణానదీ గేట్లు ఎత్తివేయడంతో జాతీయ రహదారి బీచుపల్లి వద్ద కృష్ణానదీ ఘాట్ వద్ద వరద ప్రవాహం పెరుగుతోంది. అధికారులు నదీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చి అమలు చేయని పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోలి మధుసూదన్ రెడ్డి**

**పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి : కొండా ప్రశాంత్ రెడ్డి**

**కొత్తకోట, జూలై 20(నమస్తే ఉదయం):**
జిల్లాలో పార్టీ పటిష్టమైన నాయకత్వాన్ని తయారుచేసి రాబోయే స్థానిక సంస్థల్లో గెలిపే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోలి మధుసూదన్ రెడ్డి శనివారం దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు గాని హామీలను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్య పరచాలని కోరారు.

కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో పార్టీ బలోపేతా నికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, రామన్ గౌడ్, అసెంబ్లీ




కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మదనాపురం మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, కొత్తకోట మండల అధ్యక్షుడు కోటేశ్వర్ రెడ్డి, నవీన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సాయిరాం, శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ కోకన్వీనర్ భరత్ భూషణ్, మదనపురం నాయకులు రాజశేఖర్, వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి, దాబా శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,బిజెపి ముఖ్య నాయ కులు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం...

**- మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఎం.చంద్రశేఖర్ రెడ్డి**

**ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**

**కొత్తకోట, జూలై 20(నమస్తే ఉదయం):**
కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రైతుల సంక్షేమం జరుగుతుందని రామకృష్ణాపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మాజీ అధ్యక్షులు, మాజీ సిడిసి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ మీ అమలు చేయడంతోరామకృష్ణ పురం గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ల చిత్రపటాలకు గ్రామ రైతులు పాలాభిషేకం చేసి సంతోషం వ్యర్థం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...

తెలంగాణ రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారన్నారు. ఎన్ని కష్టాలొచ్చినా రైతుల సంక్షేమం విషయంలో మాత్రం.. ఇచ్చిన మాటకు కట్టుబడే ఉన్నారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు

శివ రాములు, గ్రామ అధ్యక్షులు నాగరాజు వెంకటేష్, భారతయ్యలు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జిఎంఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


## మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా పల్లెపాగు ప్రశాంత్

**దేవరకద్ర మార్కెట్ యార్డ్ చైర్మన్ కథలప్ప యాదవ్,**

**నియామక ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**ఎమ్మెల్యే జిఎంఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన ప్రశాంత్, కథలప్ప**

**కొత్తకోట, జూలై 20 (నమస్తే ఉదయం):**
మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కథలప్ప యాదవులను ప్రభుత్వం నియమించింది. శనివారం ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లుగా



నియమించిన సందర్భంగా సంద ర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధు సూదన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిమదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, దేవరకద్ర మార్కెట్ యార్డ్ చైర్మన్ కథలప్ప యాదవ్ లు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఉషన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానంతోనే పరిశోధనల విజయం

**చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ కులపతి డాక్టర్ పురుషోత్తంరెడ్డి చైతన్య యూనివర్సిటీలో శ్రీలతకు డాక్టరేట్**

**మొయినాబాద్ జులై 20 (నమస్తే ఉదయం):**
విజ్ఞానం పరిశోధనతోనే విజయవంతంమైన ఫలితాలు లభిస్తాయని చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ కళాశాల కులపతి డాక్టర్ పురుషోత్తంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని హిమాయత్నగర్ సమీపంలో గల చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ కళాశాలలో శ్రీలత కొమకూలకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా శ్రీలత చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీలో మనయంత్ర శాస్త్ర విభాగంలో సైబర్ సెక్యూరిటీ ఐడెంటిటెస్ట్ డిటెక్షన్ యూజింగ్ మిషన్, దిస్ లర్నింగ్ టెక్నిక్స్ ఫర్ ఫ్రాడ్యులేంట్ ట్రాన్సక్షన్ డిటెక్షన్ అనే అంశంపై ప్రొఫెసర్ జగదీశ్వర్ పర్యవేక్షణలో శ్రీలత కొమకూల పరిశోధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ కళాశాల యాజమాన్య డాక్టరేట్ ప్రధానం చేసి పట్టా యూనివర్సిటీ కులపతి డాక్టర్ పురుషోత్తంరెడ్డి అందజేశారు. ఆయన మాట్లా డుతూ




పరిశోధనలు సమాజానికి ఉపయోగపడాలన్నారు. పరి శోధనల వల్ల విద్యావిజ్ఞానం పెంపొందుతుం దన్నారు. మంచి పరిశోధనలు చేస్తేనే గుర్తింపు లభిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో సాత్వీకరెడ్డి, కిష్టఫర్, రవీందర్, జగదీశ్వర్, రాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733